VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆళ్లగడ్డ, కర్నూలు జిల్లా
సంప్రదించవలసిన చిరునామా:
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 26-11-2023 సంపుటి : 06 సంచిక : 79 పేజీలు : 8 వెల : రూ 3-00

## పవన్‌కు పేర్ని నాని స్ట్రాంగ్ కౌంటర్




కృష్ణా: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మాజీ మంత్రి పేర్ని నాని స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. చంద్రబాబు తో కలిసి తప్పుడు ప్రభుత్వాన్ని నడిపిన నువ్వా నీతులు చెప్పేది అంటూ మండిపడ్డారు. ఐదేళ్లలో తన అవసరాల కోసం చంద్రబాబు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశాడో నీ కళ్లకు కనిపించలేదా పవన్ అంటూ ప్రశ్నించారు. కాగా, పేర్ని నాని శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పవన్ మత్స్యకారుల కు పంచిన డబ్బుకంటే ఆయన వచ్చి వెళ్లిన విమానం ఖర్చే ఎక్కువ. పవన్ తన దగ్గర డబ్బులు లేవని చెబుతాడు కానీ ఆయన వద్ద చాలా డబ్బులు న్నాయి. పవన్ దగ్గర డబ్బులు లేకుంటే చార్టెడ్ ఫ్లైట్‌లో ఎలా వస్తాడు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డిపై విషం చిమ్మడం పవన్‌కు అలవాటుగా మారింది. ఏపీ ప్రజలకు మతిమరుపు చాలా ఎక్కువ అని పవన్ అనుకుంటు న్నాడు. మత్స్యకారులకు సీఎం జగన్ ఏమీ చేయడం లేదని పవన్ అంటున్నాడు. సీఎం జగన్ వచ్చాకే 10 ఫిషింగ్ హార్బర్లు మంజూర య్యాయి. శరవేగంగా పనులు జరుగుతు న్నాయి. పవన్ నిద్రలేచే సరికే ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకారులకు సీఎం జగన్ అండగా నిలిచారు. పవన్ మాటలన్నీ పచ్చి దగాకోరు మాటలు. పవన్ డబ్బులిచ్చి వెళ్లే సరికే సీఎం జగన్ ప్రభుత్వం రూ.7కోట్ల 11లక్షల పరిహారం ఇచ్చింది. పవన్‌కు కావాలంటే ఎవరెవరికి డబ్బులు ముట్టాయో పేర్లతో సహా లిస్ట్ ఇస్తాం. ఊపుకుం టూ వచ్చి రూ.50వేలు ఇచ్చి రూ. 50కోట్లు ఇచ్చినట్లు బిల్డప్ ఇస్తు న్నాడు. పవన్ కల్యాణ్‌కు ఛాలెంజ్ చేస్తున్నా. 2014 నుంచి 2019 వరకు నువ్వు, చంద్రబాబు కలిసి ఒక్క ఫిషింగ్ హార్బర్ అయినా కట్టారా సమాధానం చెప్పాలి. ప్రజలను ఓటుగా చూసే వ్యక్తులు చంద్రబాబు, పవన్. కాపులను పవన్ ఏనాడైనా మనుషుల్లాగా చూశాడా?. కాపులను పెట్టుబడిగా, ఆస్తిగా, టోకుగా చంద్రబాబుకు బేరం పెట్టడానికే పవన్ చూస్తున్నాడు. ఓట్ల కోసం మాయం చేసి మోసం చేయడానికే చంద్రబాబు, పవన్ వస్తున్నారు.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత మాది

**370 ఆర్టికల్ మొదలు అన్ని హామీలు నెరవేర్చాం**
**పసుపుబోర్డు, గిరిజన వర్సిటీ ఇచ్చాం**
**మీ అండదండలతోనే ఇవన్నీ చేయగలిగాం**
**బిఆర్ఎస్ అవినీతిని తరిమి కొట్టాలి**
**కామారెడ్డి సభలో ప్రధాని మోడీ పిలుపు**



కామారెడ్డి,నవంబర్25 : ఇచ్చిన హామీలను అమలు చేసిచూ పిన సత్తా బిజెపిదని ప్రధాని మోడీ అన్నారు. తెలంగాణలోనూ బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటిం చారు. కామారెడ్డి సభలో మాట్లా డుతూ కెసిఆర్ అవినీతిని అంతమొం దించేందుకు ఇక్కడా ఓడించాలని పిలుపునిచ్చారు. బిఆర్ ఎస్ అవినీతి కి చరమగీతం పాడాల న్నారు. వాగ్దానం ఇచ్చామంటే అమలు చేసి తీరుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని చెప్పారు. కామారెడ్డి నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి ప్రజలకు మంచి అవకాశం దక్కిందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య వంటి విషయాల్లో చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు. గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టామన్నారు. నిజామబాద్‌కు పసుపుబోర్డు ఇచ్చామని గుర్తు చేశారు. మాదిగల సమస్యలు ప్రస్తావిస్తూ వారికి కూడా పరిష్కారం చూపుతామని అన్నారు. ఇకపోతే టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్‌గా మారిందని, యూపీఏ కాస్త ఇండియా కూటమిగా మారిపో యిందని విమర్శించారు. ఇక్కడ జన ప్రవాహం కనిపిస్తోందని, దీన్ని బట్టి ప్రజలు కెసిఆర్‌పై ఎంతగా వ్యతిరేకతతో ఉన్నారో అర్థం చచేసు కోవ చ్చన్నారు. తొమ్మిదేళ్ల వారి పాలనపై ప్రజలు విసిగిపో యారు. ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ నుంచి విముక్తి కోరుతున్నారు. ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తు న్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష లకు అనుగుణంగా మా విధానాలు ఉన్నాయి. ఇచ్చే మాటలే గ్యారంటీ. దేశానికి బీసీని ప్రధాని చేసింది కూడా బీజేపీనే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయా న్ని అరికట్ట డానికి చర్యలు తీసుకుంటాం. బీఆర్ ఎస్ ప్రభుత్వం లో ఎవరికి ఎప్పుడు డబ్బులు అవసరమైనా అప్పుడు నీటి పారుదల పథకాలు పెట్టుకున్నారు. ప్రజాధనం అంతా కేసీఆర్ కుటుంబ సభ్యుల జేబుల్లోకి వెళ్ళిందని మోదీ అన్నారు.

## మతపర రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం



**అధికారంలోకి రాగానే 4శాతం రిజర్వేషన్లు ఎత్తేస్తాం**
**తెలంగాణ అభివృద్ధికి బిజెపి కట్టుబడి వుంది**
**ఎస్సీ వర్గీకరణను సాధించి చూపుతాం**
**అవినీతి కెసిఆర్‌ను ఇంటికి పంపించడం ఖాయం**
**మీడియా సమావేశంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా**

హైదరాబాద్,నవంబర్25 : మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. బిజెపి అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేస్తామని ప్రకటిం చారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన తెలంగాణపై వరాల జల్లు కురిపించారు. బీజేపీ అధికాం౦లోకి రాగానే 4శాతం ముస్లిం రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. బీజేపీకి అవకాశమిస్తే వరి పంటకు వెయ్యి రూపాయల బోనస్ ఇస్తామ న్నారు. సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. మిగులు రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా అమిత్ షా మార్చారు. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరటం ఖాయమని అమిత్ షా అన్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లను తగ్గిస్తూ.. మొదట కేబినెట్ సమావే శంలోనే నిర్ణయం తీసుకుంటామ న్నారు. కేసీఆర్ హాయాంలో యువత సహా.. అన్ని వర్గాలు నిరాశలో ఉన్నాయని అమిత్ షా పేర్కొన్నారు. పాస్‌పోర్ట్, మియాపూర్ భూములు, ఔటర్ రింగ్ రోడ్, గ్రానైట్, మనీ లాండరింగ్.. కేసీఆర్ సర్కార్ అవినీతి మయమయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితబంధు పథకాలు వస్తున్నాయని అమిత్‌షా తెలిపారు. లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని కేసీఆర్ మాట తప్పారన్నారు. రూ.3,116 నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని అమిత్ షా ప్రశ్నించారు. రైతు రుణమాఫీ చేయడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందన్నారు. ఫార్మా సిటీ, విద్యా సిటీ, టెక్స్ టైల్స్ పార్క్.. ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ వలనే తెలంగాణ రాష్ట్రం ఆలస్యమవుతోందన్నారు. కాంగ్రెస్, ఎంఐఎంకు ఓటు వేస్తే.. బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్లేనని అమిత్ షా పేర్కొన్నారు. తెలంగాణ భూముల వేలంలో రూ. 4వేల కోట్లు అవినీతి జరిగిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఆయన శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓఆర్‌ర్ లీజు వేలంలోనూ, కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా కుంభకోణం జరిగిందన్నారు. బిఆర్ఎన్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని అమిత్ షా పేర్కొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కర్షక వ్యతిరేక విధానాలు

**అన్ని రాష్ట్రాల్లో ధర్నాలకు కిసాన్ సంయుక్త మోర్చా పిలుపు**
**విజయవాడలో ధర్నాకు సిఐటియు సన్నాహాలు**

విజయవాడ,నవంబర్25 కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా అన్ని రాష్ట్ర రాజధానుల్లో మహా ధర్నా నిర్వహించాలని 500 రైతు సంఘాలకు నాయకత్వం ఇస్తున్న 'కిసాన్ సంయుక్త మోర్చా' మరియు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నవంబర్ 27 ఉదయం 10 గంటల నుంచి 28 సాయంత్రం 6 గంటల వరకు నిరవధిక నిరసన ధర్నా జరుగుతుందని సిఐటియు నేత నర్సింగరావు చెప్పారు. భారతదేశ వ్యవసాయాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చింది. రైతాంగం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడి ఆ నల్ల చట్టాలను రద్దు చేయించారు. కాని మోడీ ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించలేదు. వారిపై మోపిన 45 వేల అక్రమ కేసులు నేటికీ రద్దు చేయలేదు. రైతులకు గిట్టుబాటు ధర లేదు. బడ్జెట్‌లో ఉపాధి పథకం నిధులకు 25 శాతం కోత కోసి ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తున్నదని ఆయన మండిపడ్డారు. వ్యవసాయ కూలీల పని రోజులు పడిపోయాయి, ఆదాయం తగ్గిపోయింది. కౌలుదారులకు కనీస రుణాల చెల్లింపు అవకాశం లేదు. గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు. బిజెపి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలకుపైగా కార్మిక, కర్షక వ్యతిరేక?కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్నది. ఈ విధానాలను ఓడించాలని, మోడీని అధికారం నుంచి దించాలనే నినాదంతో మహా ధర్నా జరగబోతున్నది. గత రెండు నెలల నుంచి దేశవ్యాప్తంగా ఈ విధానాలపై ఉమ్మడి ప్రచారం సాగుతున్నది. గత ఏప్రిల్ 5వ తేదీన 'చలో ఢిల్లీ' సందర్భంగా కార్మిక కర్షక సంఘాలు ఐక్యతను ప్రదర్శించాయి. భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు, సామాజిక అభివృద్ధికి రిజర్వేషన్లు కల్పించడం, అన్ని రంగాల్లో స్వయం సమృద్ధిని సాధించడానికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పట్టుగొమ్మలుగా తోడ్పడ్డాయి. చంద్రయాన్-2 విజయంలో భారతదేశ పారిశ్రామిక స్వయం సమృద్ధి స్పష్టంగా తెలుస్తుంది. కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అమ్మేస్తాం లేదా మూసేస్తాం అనే తప్పుడు విధానాన్ని కేంద్ర బిజెపి చేపట్టింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక ఐక్యతతో జరిగే పోరాటమే నేటి మహా ధర్నా. కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకున్న కొన్ని ముఖ్య నిర్ణయాలను పరిశీలిద్దాం. ఒక్క 2023 సంవత్సరంలోనే కార్పొరేట్ కంపెనీలు ఇంతవరకు ప్రభుత్వ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు రూ.2.14 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. దీనితో కేంద్రం ఇప్పటి వరకు మొత్తం రూ.15.32 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలను రద్దు చేసింది. ఇదే కాలంలో సాంసంగ్, విస్ట్రాన్ మరియు అనేక ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాల పేరుతో రూ.1.97 లక్షల కోట్లను నేరుగా చెల్లించింది. ఈ డబ్బంతా సాధారణ ప్రజలు బ్యాంకుల్లో దాచుకున్నవే. అదానీ, అంబానీలతో సహా ఈ రుణ మాఫీలో భాగస్వాములే. పేద ప్రజల పొట్టలు కొట్టి కార్పొరేట్లను మేపే విధానాన్ని మోడీ అనుసరిస్తున్నారు. కాకులను కొట్టి గద్దలకు వేయడమంటే ఇదేనని నర్సింగరావు మండిపడ్డారు. అన్ని ఖనిజాలను హారతి కర్పూరంలా బంగారు పళ్లెంలో పెట్టి మరీ బడా పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం అప్పగిస్తున్నది. దేశ సంపద ఎవరబ్బ సొమ్ము? బిజెపి 5 సంవత్సరాల పాటు అధికారంలో ఉండడమంటే దేశ సంపదకు బాధ్యత వహించాలి. ప్రజల సంపదను కాపాడాలి. అంతేగాని ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడం దుర్మార్గం. భారత రైల్వేలో ప్రయాణం ప్రపంచంలోకెల్లా అతి చౌకయినది. ఇప్పటి వరకు 43 శాతం రైల్వే ప్రయాణీకులకు కేంద్ర ప్రభుత్వం ప్రయాణ ఖర్చులో రాయితీ ఇస్తున్నది. సరుకులను ప్రజలకు చౌకగా రవాణా చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైళ్లను ప్రజా సంక్షేమం కోసం నడిపిస్తున్నది. కానీ నేడు వ్యాపారం కోసమే నడపాలనే లక్ష్యాన్ని నిర్ణయించింది. ప్యాసింజర్ రైళ్లను ఎత్తివేయడం, ఏసి కోచ్‌లను పెంచడం, 400 రైల్వే స్టేషన్లను, చుట్టూ ఉన్న స్థలాలతో సహా ప్రైవేటు వారికి అప్పగించడం రైల్వే ప్రైవేటీ కరణలో భాగమే.

## వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార యాత్ర..

**21వ రోజు షెడ్యూల్ ఇదే..**



అమరావతి: ఎస్టీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తోన్న మేలును వివరించడానికి వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శనివారం కాకినాడ జిల్లా తుని, అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గాల్లో జరగనుంది. పెందుర్తిలో ఎమ్మెల్యే అదీప్ రాజు అధ్వర్యంలో జరగనున్న బస్సు యాత్ర జరగనుంది. ఉదయం 10:30 గంటలకు జీవీఎంసీ కళ్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. 11:30 గంటలకు వేపగుంట నుంచి పాలిటెక్నిక్ కాలేజీ వరకు భారీ ర్యాలీ జరపనున్నారు. 12 గంటలకు నూతనంగా ఏర్పాటు చేసిన పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవం అనంతరం3గంటలకువెల్ఫేర్ కాలేజీ నుంచి సబ్బవరం వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్బవరం జంక్షన్‌లో జరిగే బహిరంగ సభలో పార్టీ రీజనల్ ఇంఛార్జి వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్నాథ్, స్పీకర్ తమ్మినేని సీతారాం తదితరులు హాజరుకానున్నారు. తునిలో ఎమ్మెల్యే మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో బస్సు యాత్ర సాగనుంది. మధ్యాహ్నం 2 గంటలకు తుని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో వైఎస్సార్‌సీపీ నేతల మీడియా సమావేశం అనంతరం ర్యాలీ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు రాజా మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పార్టీ రీజనల్ ఇంఛార్జ్ పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రులు సీదిరి అప్పలరాజు, ధర్మాన ప్రసాదరావు, మేరుగ నాగార్జున, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు హాజరుకానున్నారు.

## జనసేనలా మాది పావలా బేడ పార్టీ కాదు.. పవన్‌పై వైవీ సుబ్బారెడ్డి ఫైర్

అనకాపల్లి: పవన్‌లా మాది ప్యాకేజీ పార్టీ కాదంటూ వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఆయన పెందుర్తిలో మీడియాతో మాట్లాడుతూ..జనసేనలా మాది పావలా బేడ పార్టీ కాదని, పేదల పక్షాల నిలిచే పార్టీ వైఎస్సార్‌సీపీ అని పేర్కొన్నారు. షూటింగ్ లేనప్పుడు రాష్ట్రానికి వచ్చే పవన్‌కు, ప్రజల కోసం పోరాటం చేసే వైఎస్సార్‌సీపీకి చాలా తేడా ఉంది. మరో 20 ఏళ్లు రాష్ట్రానికి సీఎంగా జగన్ ఉంటారని వైవీ సుబ్బారెడ్డి అన్నారు."రాష్ట్రంలో ఉంటేనే కదా పవన్‌కు అభివృద్ధి గురించి తెలుస్తుంది. బీసీలకు ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా? బీసీలకు మేలు చేసేవారైతే మాలా ధైర్యంగా యాత్రలు చేయగలరా?. అధికారంలోకి వస్తానని పవన్ పగటి కలలు కంటున్నారు" అంటూ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు.

# సంపాదకీయం

ఆదివారం 26-11-2023

## కరెంట్ కావాలా..కాంగ్రెస్ కావాలా !

ఉచిత విద్యుత్‌తో పాటు, నిరంతర విద్యుత్ సరఫరా ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రంగా మారింది. కాంగ్రెస్ వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలంటోందని, పది హెచ్‌పి మోటర్లు పెట్టాలంటోందన్న వాదనను కెసిఆర్ సహా మంత్రులు, బిఆర్ఎస్ శ్రేణులు గట్టిగా తెరపైకి తెచ్చారు. కరెంట్ కావాలా..కాంగ్రెస్ కావాలా అన్న నినాదం ఇప్పుడు మార్మోగుతోంది. దీంతో కరెంట్ విషయంలో వివరణ ఇచ్చుకునే క్రమంలో కాంగ్రెస్ కొంత ఇబ్బంది పడుతోంది. 9 గంటల ఉచిత విద్యుత్ బ్రాండ్ తమదేనని చెబుతున్నారు. వైఎస్ హయాంలో ఉమ్మడి ఎపిలో ఉచిత వ్యవసాయ విద్యుత్ అమల్లోకి వచ్చింది. ఆయన ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్ అందిస్తూ వచ్చారు. తెలంగాణ ఏర్పాటు, కెసిఆర్ సిఎం అయ్యాక నిరంతర విద్యుత్ సాకారమయ్యింది. అలాగే వ్యవసాయానికి కూడా నిరంతర విద్యుత్ అమల్లోకి వచ్చింది. ఇక్కడే విమర్శలు వస్తున్నాయి. వ్యవసాయానికి 24గంటల నిరంతర విద్యుత్ రావడం లేదన్న విషయాన్ని ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్ చర్చకు తెరలేపింది. ఎక్కడైనా వెళ్లి నిరంతర విద్యుత్‌ను పరిశీలిద్దామని పిసిసి చీఫ్ రేవంత్ సహా కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందునుంచే సవాళ్లు విసురుతూ వచ్చారు. చాలా కమతాలు 2,3 ఎకరాలు ఉన్నాయని, వాటికి మూడుగంటలపాటు విద్యుత్ సరఫరా జరిగితే సరిపోతుందని ఓ చర్చలో రేవంత్ చెప్పారు. దీనిని గుర్తించకుండా ఉచిత విద్యుత్, నిరంతర విద్యుత్ పేరుతో అక్రమంగా అడ్డగోలు ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేసి, అక్రమాలకు తెలరలేపారని రేవంత్ రెడ్డి వాదిస్తున్నారు. అయితే ఇప్పుడు ఇదంతా పక్కకు పోయి 3 గంటలు కరెంట్ చాలంటున్నాడని, కాంగ్రెస్‌కు అధికరాం ఇస్తే 3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తారని బిఆర్ఎస్ ప్రచారాన్ని ఉధృతం చేసింది. ఎన్నికల్లో తప్పుదోవ పట్టించడం, ఎదుటి పక్షాలను ఆత్మరోణలోకి నెట్టడం షరామామూలే. ఇప్పుడు బిఆర్ఎస్ అదే చేస్తోంది. అయితే నిరంతర విద్యుత్ ఇవ్వడం తెలంగాణలో కీలక పరిమాణంగానే చూడాలి. ఇప్పుడు గృహ, పరిశ్రమలకు కోతలు లేకుండా విద్యుత్ అందుతోంది. దీంతో పారిశ్రామిక ప్రగతి సూచీ కూడా పరుగులు పెట్టింది. గత ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేసినా రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కాలేదు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ శాఖ రైతులకు రాత్రిపూట విద్యుత్ సరఫరా చేసేది. దీంతో పలువురు రైతులు రాత్రిపూట పంపుసెట్లు ఆన్ చేసేందుకు పొలాల్లోకి వెళ్తుండగా విద్యుదాఘాతం లేదా పాముకాటుకు గురై మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. ఈ ఘటనల ఆధారంగానే ఉచితంగా అందిస్తున్న 9 గంటల కరెంట్‌ను నిరంతర సరఫరాకు కెసిఆర్ నిర్ణయించి అమలు చేశారు. నిరంతర విద్యుత్ అన్నది ప్రకటించినా..నిరంతరాయంగా రావడం లేదన్నది కాంగ్రెస్ వాదనగా ఉంది. గతంలో పవర్ హాలిడేలతో పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. పారిశ్రామికవేత్తలు ధర్నాకు దిగాల్సిన దయనీయ పరిస్థితిని చూశాం. తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకార అవుతుందని, తీగెల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని సమైక్య పాలకులు ఎద్దేవా చేశారు. కానీ, వారి అంచనాలను తలక్రిందులు చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విద్యుత్తు రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించింది. నేడు అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటల పాటు, వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేసే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచింది. ఇలాంటి సాహసం పక్కనే ఉన్న ఎపి కూడా చేయలేకపోతోంది. అందుకే విద్యుత్ విధానంలో ఇప్పుడు దేశానికే ఆదర్శం తెలంగాణ అని చెప్పకతప్పదు. గుజరాత్‌లో కూడా ఇలా నిరంతర విద్యతు ఇవ్వడం లేదు. అంతెందుకు ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి సాహసం జరగడం లేదు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి దాదాపు మూడున్నరేండ్ల కాలంలో పకడ్బందీగా, ప్రణాళికాబద్ధంగా సిఎం కెసిఆర్ తీసుకున్న చర్యల కారణంగా వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల విద్యుత్తు పంపిణీ ప్రారంభమైంది. దీంతో విద్యుత్ కోతలకు ఆస్కారం లేకుండా పోయింది. అడపాదడపా అంతరాయాలు ఉన్నా..నిరంతర విద్యుత్ విషయంలో విజయం సాధించామనే చెప్పుకోవాలి. అలాగే దేశంలో వ్యవసాయ వినియోగదారులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గతంలో ఉమ్మడి ఎపిలో వ్యవసాయ రంగానికి పగలు 3 గంటలు, రాత్రి 3 గంటలు విద్యుత్తు సరఫరా అయ్యేది. ఆ తరవాత ఏకంగా 9గంటల విద్యుత్ ఇచ్చారు. తరవాత రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించి అమలు చేస్తున్నారు. ఈ ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుంది. 26.96 లక్షల వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అనడంలో ఎలాంటి సందేహం లేదు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థలు బలోపేతం చేయడం కూడా గమనించ వచ్చు. రాష్ట్రంలోని అన్ని వర్గాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సరఫరా, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేసారు. కొత్త విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు సాగుతోంది. యాదాద్రి పవర్ ప్లాంటుతో మరింత విద్యుత్ అందనుంది. 800 మెగావాట్ల సామర్థ్యంతో కొత్తగూడెం పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా ప్రారంభమైంది. సింగరేణి కాలరీస్ నిర్మించిన 1200 మెగావాట్ల సామర్థ్యంతో మంచిర్యాల లోని జైపూర్ పవర్ ప్లాంట్ కూడా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించింది. విద్యుత్తును అదనంగా అందుబాటు లోకి తెచ్చింది. జూరాల మెగావాట్ల భద్రాద్రి థర్మల్ స్టేషన్ లో ఉత్పత్తి ప్రారంభమైంది. 4000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో టీఎస్ జెన్కో దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి అల్ట్రా మెగా పవర్ ఎ÷–లాంటు నిర్మాణం తుదిదశకు చేరుకున్నది. నిజానికి సాగునీరు, పెట్టుబడి, కావాల్సినంత విద్యుత్తు అందుబాటులో ఉంటే.. రైతులు బంగారం పండిస్తారనేది సిఎం కెసిఆర్ పదేపదే చెబుతున్నారు.

## ఓటమి భయంతోనే గజ్వేల్ నుంచి పరార్

**ప్రజల నుంచి ఛీత్కారం తప్పదనే కామారెడ్డికి మకాం**
**కెసిఆర్‌ను ఓడిస్తేనే తెలంగాణకు ముక్తి**
**గజ్వేల్ ప్రచారంలో ఈటెల రాజేందర్ విమర్శలు**



సిద్దిపేట,నవంబర్25 ): హుజూరాబాద్‌కు నువ్వు రాకపోతే నీ దగ్గరకే నేనోస్త అని గజ్వేల్‌కు వచ్చిన.. నేను వచ్చాక నువ్వు కామారెడ్డి పారిపోయావు' అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఈటెల రాజేంర్ వ్యాఖ్యలు చేశారు. ఓటమి భయంతో గజ్వేల్ వదిలి కామారెడ్డిలో పోటీకి దిగారని అన్నారు. ఇక్కడి ప్రజలకు ఏనాడూ అందుబాటులో లేకపోవడంతో ఓడిస్తారన్న భయం పట్టుకుందని, అందుకే కామారెడ్డిలో పోటీకి దిగారని అన్నారు. జిల్లాలోని ములుగు మండలంలోని కొత్తూరుతో పాటు పలు గ్రామాల్లో బీజేపీ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో గజ్వేల్ బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ సభకు ప్రజలు రాకుండా ఉండేందుకు కేసీఆర్ దావత్లు చేస్తున్నారన్నారు. ఈటెల పేదోళ్ల వైపు, ధర్మం వైపు ఉంటాడని... ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ అన్యాయానికి వ్యతిరేకంగా పిడికిలి ఎత్తుతాడని స్పష్టం చేశారు. బీజేపీకి అధికారం ఇస్తే కేసీఆర్ కాదు.. కేసీఆర్ జేజెమ్మతో కొట్లడుతా అని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 30 వేల మంది కేసీఆర్ బాధితులు ఉన్నారన్నారు. కేసీఆర్‌కు ప్రజల మీద నమ్మకం లేక బ్రోకర్లకు డబ్బులు ఇచ్చి ప్రజలకు దావతులు, డబ్బులు ఇచ్చి మోసం చేయాలని చూస్తున్నారని ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడిస్తేనే తెలంగాణ బాగుపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు ఎకరానికి 24 వేల రూపాయలు సాయం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ చేస్తున్న సాయం పది వేలు మాత్రమేనన్నారు. రైతు పక్షపాతి ఎవరో గుర్తుంచుకుని ఓటు వేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వేస్తే వరికి కనీస మద్ధతు ధర 3,100 రూపాయలు చేస్తామన్నారు. మహిళలకు ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులది భూ కబ్జాల చరిత్ర అన్నారు. ఎన్నికలైపోగానే ఇద్దరూ ఒక్కటై కేసులు సెటిల్ చేసుకుంటారన్నారు. పేదల పక్షాలన పోరాటం చేస్తే తనపై కుట్రపూరితంగా కేసులు పెట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్లు ఇస్తామని డబ్బులు తీసుకుని మోసం చేశారన్నారు. నేను ఆస్తులు సంపాదించినట్లు రుజువు చేస్తే అవన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఎకరానికి ఆరు వేలు బ్యాంకులో జమ చేస్తుందన్నారు. చేనేత బంధు ఇచ్చి ఆదుకుంటామని చెప్పి మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే భూకబ్జాల సంగతి తేల్చుతానన్నారు. తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్‌కు కుడి భుజంలా ఉంటూ 2004 నుంచి 2018 వరకు టీఆర్ఎస్ తరపున అప్రతిహతంగా గెలుస్తూ వచ్చిన ఈటల రాజేందర్.. ప్రస్తుతం గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్‌పైనే బరిలోకి దిగారు. టీఆర్ఎస్‌లో తిరుగులేని నేతగా ఎదుగుతూ వచ్చిన ఈటల రాజేందర్‌ను పొమ్మనలేక పొగపెట్టి పంపించగా.. ఆయన బీజేపీలో చేరి 2022 ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీకి చుక్కలు చూపించి, విజయం సాధించారు.

## నిరంతర కరెంట్‌ను కర్నాటకలో అమలు చేయగలరా?

**అక్కడ సాధ్యం చేసి..ఇక్కడ మాట్లాడాలి**
**నిరంతర విద్యుత్‌పై కాంగ్రెస్ విమర్శలు అర్థరహితం**
**మండిపడ్డ మంత్రి జగదీశ్ రెడ్డి**

హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఏర్పాడ్డ తరవాత కెసిఆర్ రాష్ట్రంలోని వినియోగదారు లందరికీ నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి స్థాపిత విద్యుత్ సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా, ప్రస్తుతం 18,453 మెగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.12,727 కోట్లు కేటాయించి, 2022 ఆర్థిక సంవత్సరం నుంచి రూ.1,500 కోట్లకు పెంచింది. విద్యుత్ తలసరి వినియోగం 2014-15లో 1,356 యూనిట్లుగా ఉంది. 2021-22 నాటికి ఇది 2,126 యూనిట్లకు పెరిగింది. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1,255 యూనిట్లుగా ఉంది. గత 9 సంవత్సరాలలో అన్ని వర్గాలకు రూ. 39,321 కోట్లతో సరఫరా పంపిణీ వ్యవస్థలకు బలోపేతం చేయడంతో 2014లో తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 1110 యూనిట్లు ఉంటే 2023 మార్చి 31 నాటికి 2126 యూనిట్లుకు చేరింది. దీనిని ఎవరూ కాదనలేని నిజం. దీనిని గుర్తించని కాంగ్రెస్ నేతలు ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ఉచిత విద్యుత్‌ను కర్నాటకలో అమలు చేసి చూపాలని సవాల్ చేశారు. జాతీయ తలసరి విద్యుత్ వినియోగం 73శాతం అధికంగా ఉంది. ఇది రాష్ట్ర ప్రగతికి నిదర్శనం. రాష్ట్రంలో 2.47శాతం అతి తక్కువ సరఫరా నష్టాలతో తర్వాత 99.98శాతం ట్రాన్స్‌మిషన్ అవైలబిలిటీతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఘనత సాధించింది. రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు 101 యూనిట్ల వరకు ప్రతి నెలా 5,96,642 మంది ఎస్‌సి వినియోగదారులకు, 3,21,736 మంది ఎస్‌టి వినియోగదారులకు 2017 నుండి ఇప్పటి వరకు రూ. 656 కోట్ల విలువగల విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం జరిగింది. 29,365 నాయీ బ్రాహ్మణులకు సెలూన్‌లకు, 56,616 లాండ్రీ షాపులకు ప్రతి నెలా 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నది. 6667 పౌల్ట్రీ యూనిట్స్, 491 పవర్ లోమ్స్‌కు యూనిట్‌కి రెండు రూపాయల సబ్సిడీ ఇస్తుంది. 24 గంటల విద్యుత్తుపై తెలంగాణ ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధి, నిబద్ధతకు ఇదే నిదర్శనం. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కరెంటు ఎప్పుడు వస్తదో పోతదో భగవంతుడికే ఎరుక. ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు, స్టెబిలైజర్లు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఐదారేండ్ల నుంచి 24 గంటల విద్యుత్తు అందుతున్న ఒకే ఒక్క రాష్ట తెలంగాణ. ఎన్నికల కోసం కాంగ్రెస్ నాయకులు 24 గంటల కరెంటు ఎందుకు రైతులకు 3 గంటలు సరిపోతుంది అన్ని ఇష్టం వచ్చినట్లుగా మాట్లడుతూ తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరిచే ధోరణిలో మాట్లాడుతున్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ చెప్పే మాటలు నమ్మొద్దని, కర్ణాటక రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇవ్వడానికే దిక్కులేదని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. రైతు సంక్షేమం ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ దళిత బంధు అందజేస్తామని, ఎవరూ అపోహపడొద్దని సూచించారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కర్ణాటక రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇవ్వడానికే దిక్కులేదని, ఆ నాయకులు రాష్ట్రానికి వచ్చి ప్రగల్బాలు పలుకుతున్నారని, గంటలు కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. కర్ణాటక మోడల్‌ను నమ్ముకుంటే కటిక చీకట్లోకి బతకాల్సివస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని పథకాలు తీసుకువస్తారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం పంచిన భూములను అమ్మే హకును కల్పిస్తదని, ప్రజలు ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.




## ఐటి దాడుల కలకలం

**రోహిత్ రెడ్డి నివాసంలో సోదాలు**

హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దగ్గర పడుతున్న వేళ ఐటీ అధికారుల దాడులు కలకలం రేపుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఐటీ అధికారులు శనివారం సోదాలు నిర్వహిస్తున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులోని రోహిత్ రెడ్డి నివాసంలో తనిఖీలు చేస్తున్నారు. ఆయన ఇంట్లో రూ.20 లక్షల నగదు, పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఎమ్మెల్యే అనుచరుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, హైదరాబాద్ పాతబస్తీలోని పలు వ్యాపారుల ఇళ్లల్లో సైతం ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

## రెండుచోట్లా మహిళా ఓట్లే కీలకం

**వారే గెలిపిస్తారన్న నమ్మకంలో బిఆర్ఎస్**
**పోటాపోటీగా మహిళా అభ్యర్థులు ప్రచారం**



మెదక్,నవంబర్25(ఆర్ఎన్ఎ):మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించడంలో వారి ఓట్లు కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలు మహిళల ఓట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. మ్యానిఫెస్టోలో మహిళలకోసం ఇచ్చిన హామీలపై విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే బిఆర్ఎస్ మహిళా అభ్యర్థి సునీతారెడ్డికి టిక్కెట్ కేటాయించింది. మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరు మహిళలే కావడం కలసి వస్తోంది. మెదక్ అభ్యర్థి పద్మా దేవేందర్?రెడ్డి, నర్సాపూర్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి పలకరిస్తున్నారు. మెదక్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా ఆయన భార్య శివాణీ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీ మహిళా విభాగం సభ్యులతో వార్డుల్లో, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి భార్య శైలజా రెడ్డి మండలాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 4.40 లక్షల మంది ఓటర్లు ఉండగా, వారిలో మహిళా ఓటర్లు 2.27 లక్షల మంది ఉన్నారు. నియోజకవర్గాల వారీగా చూస్తే.. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 1,13,089 మంది మహిళా ఓటర్లు ఉండగా, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 1,14,346 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఆయా మండలాలు, మున్సిపాలిటీల్లోని సెల్ప్ హెల్ప్? గ్రూప్‌లు, మెప్మా గ్రూపులలో మెంబర్లుగా ఉన్న మహిళల ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రూప్‌లలో ఉన్నమహిళలకు నెలకు రూ.3 వేల జీవన భృతి ఇస్తామని అధికార పార్టీ చెబుతుండగా, సౌభాగ్య లక్ష్మి స్కీం కింద నెలకు రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. అలాగే గ్యాస్ సిలిండర్ ను రూ.500కే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతుండగా, తాము రూ.400కే సిలిండర్ ఇస్తామని బీఆర్ఎస్ పార్టీ చెబుతోంది. తమ పార్టీ అధికారంలోకి వస్తేచదువుకునే అమ్మాయిలకు ఎలక్ట్రికల్ స్కూటీలు ఫ్రీగా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తోంది. ఎన్నికల ప్రచారంలో రెండు పార్టీలు ఈ విషయాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కంటెయినర్‌ను ఢీకొన్న ఆర్టీసి బస్సు**

రంగారెడ్డి,నవంబర్25(ఆర్ఎన్ఎ): రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. జిల్లాలోని మొయినాబాద్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న మహ్మద్ గౌస్ అక్కడికక్కడే మృతి చెందగా.. అబ్దుల్ రహీమ్ అనే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వ్యక్తిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేతిరెడ్డి పల్లిలో ఉన్న ఫ్యాన్ షాప్ కట్టేసి ఇంటికి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహ్మద్ గౌజ్, అబ్దుల్ రహీమ్ ఇద్దరు స్నేహితులుగా తెలుస్తోంది. మరోఘటన కూడా ఇదే జిల్లాలో జరిగింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండలం నందిగామ వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. వేగంగా దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి కంటైనర్ ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో డ్రైవర్ తో పాటు ప్రయాణికులకు తీవ్రగాయాయ్యాయి. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్‌కు అనుకూలంగా బిజెపి విధానాలు

**హంగ్ వస్తే బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చేలా చర్యలు**
**కాంగ్రెస్‌కు తమ మద్దతు ఉంటుందన్న సీతారం ఏచూరి**

హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ): దేశ వ్యాప్తంగా బీజేపీ ఓటమి కోసమే తమ పోరాటమని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. తెలంగాణలో బిఆర్ఎస్‌కు మద్దతుగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. హంగ్ ఏర్పడితే మద్దతు ఇచ్చి బిఆర్ఎస్‌ను ప్రభుత్వంలో కూర్చోబెట్టే ప్రణాళికలు చేస్తోందని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా యువతకు ఉపాధి లేదని.. ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో బీజేపీ కష్టకాలంలో ఉందన్నారు. మధ్యప్రదేశ్‌లో కొంత బలం ఉన్నా... ఫలితాల్లో మాత్రం కనిపించకపోవచ్చని తెలిపారు. సుప్రీంకోర్టు, ఎలక్షన్ కమిషన్, ఈడీ, సీబీఐ బీజేపీ చేతిలో బంది అయ్యాయని ఆరోపించారు. బాధ్యత లేకుండా బీజేపీ పాలన నడుస్తోందని విమర్శించారు. ఉత్తరాఖండ్ టన్నెల్ ఘటనపై అకౌంటబిలిటీ కనిపించడం లేదన్నారు. ఉత్తరాఖండ్‌లో టన్నెల్‌కు ఎవరు అనుమతి ఇచ్చారో... ఆ ఘటనకు బాధ్యత ఎవరు వహించాలని ప్రశ్నించారు.ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనకు మోడీ పాల్పడుతున్నారని అయినా ఈసీఐ నోటీసులు ఇవ్వదన్నారు. తెలంగాణలో సీపీఎం ఒంటరిగా బరిలో ఉన్నా నష్టం లేదు అనే భావనలో కాంగ్రెస్ ఉందన్నారు. యాంటి బీజేపీగా అందరినీ ఏకం చేస్తానని చెప్పిన కేసీఆర్ ఒంటరిగా పోటీ చేస్తున్నారన్నారు.

# ఆటో ప్రమాదాలపై నజర్

విశాఖపట్టణం, నవంబర్ 25, ఉదయాన్నే స్కూల్ కి వెళ్ళాలి. యూనిఫామ్ వేసుకుని పుస్తకాలు పట్టుకొని బయలుదేరాలి. కాస్త సమయం ఆలస్యమైతే స్కూళ్లో గేట్లు మూసుకుపోతాయి. దీంతో హడావుడిగా వెళ్లాల్సిన పరిస్థితి..! ఈ నేపథ్యంలో కొంతమంది దగ్గరున్న పాఠశాలలకు టూవీలర్లపై, మరికొంత మంది నడుచుకుని వెళుతున్నారు. ఇంకొంతమంది బస్సులో బయలుదేరుతున్నారు. చాలామంది స్కూళ్లకు ఆటోల్లోనే వెళ్లాల్సిన పరిస్థితి. అక్కడే వస్తుంది అసలు సమస్య..! పరిమితికి మించి విద్యార్థులు.. వాటికి స్కూలు బ్యాగులు అదనం. కొన్ని ఆటోల్లో అయితే డ్రైవర్ పక్కన కూడా విద్యార్థులను కూర్చోబెట్టుకుని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.విశాఖలో ఒకేరోజు జరిగిన రెండు వేర్వేరు స్కూలు ఆటో ప్రమాదాలతో.. నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆ దృశ్యాలు చూసిన వారంతా గుండెలు పట్టుకున్నారు. అదృష్టవశాత్తు ప్రాణపాయం ఏది సంభవించనప్పటికీ.. ఆ ప్రమాద తీవ్రత చూసి అందరూ భీతిల్లిపోయారు. చకచకా బడికి వెళ్లాల్సిన విద్యార్థులు ఇలా ఆటో ప్రమాదాల్లో చిక్కుకొని.. గాయాలతో నడిరోడ్డుపై ఆహాకారాలు చేస్తున్న ఘటనలు అందరినీ కలచివేశాయి.పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడం.. డ్రైవర్లు కంట్రోల్ చేయలేక యాక్సిడెంట్లు గురై విద్యార్థులు గాయాల పాలనట్టు పోలీసులుగుర్తించారు. ఈ ప్రమాదాలతో అధికారులు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. అయినా.. కొంతమంది ఆటో డ్రైవర్లలో ఆ మార్పు కనిపించలేదు. స్కూలు ఆటోల మాట సరే సరి.. కాలేజీ విద్యార్థులను కూడా పరిమితికి మించి ఎక్కించుకొని వెళ్తున్న సందర్భాలు వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఎంత ఘోర ప్రమాదాలు జరిగినా కొంతమందిలో మార్పు రానట్టు కనిపిస్తోంది.విశాఖలో స్కూల్ ఆటోలపై ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ ను విస్తృతం చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రాజారత్నం ఆధ్వర్యంలో మద్దిలపాలెంలో గాజువాక, ఎన్ఏడీ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఆర్టీవోలు ఆర్సిహెచ్ శ్రీనివాస్, రామ్ కుమార్ ల ఆధ్వర్యంలో వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా నిఘా పెంచారు. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా మరి కొంతమంది ఆటోలు నడుపుతున్నట్టు గుర్తించారు. ఎన్ఏడి ప్రాంతంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రుకుమునిషా, మధులపాలెంలో రాజారావు, మాధవి, గాజువాకలో హరిప్రసాద్ లలిత మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు విస్తృతంగా తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆటోలపై కేసులు నమోదు చేస్తున్నరు రవాణా శాఖ అధికారులు. ఒక్క రోజులోనే 35 వాహనాలపై కేసులో నమోదు చేసి.. 8 ఆటోలను సీజ్ చేశారు.విశాఖలో బుధవారం నాడు వేరే వేరే చోట్ల ప్రమాదానికి గురయ్యాయి రెండు స్కూలు ఆటోలు. ఓవర్ లోడింగ్ నిర్లక్ష్యం కారణంగా.. ఆటోలు కంట్రోల్ చేయలేక ప్రమాదాలకు కారణమయ్యాయి. భారీ ప్రమాదాలు జరిగినప్పటికీ కొంతమంది ఆటో డ్రైవర్లు, విద్యార్థుల పేరెంట్స్ లో కూడా మార్పు వచ్చినట్లు కనిపించడం లేదు. ఆర్టీఏ అధికారుల తనిఖీల్లో.. స్కూలు కాలేజీకి వెళ్తున్న విద్యార్థులను పరిమితికి మించి తీసుకెళ్తున్నట్టు గుర్తించారు. దీంతో విద్యార్థులను ఆటోలో నుంచి దింపి.. పేరెంట్స్ కు కాల్ చేసి కౌన్సిలింగ్ చేస్తున్నారు అధికారులు.స్కూలు కాలేజీలకు విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలపై ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ ఎక్కడో ఓ చోట నిబంధనలను ఉల్లంఘిస్తూనే ఉన్నారు. నవంబర్ 1 నుంచి 63 కేసులు నమోదు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఆటోల్లో విద్యార్థులను ఆరుగురికి మించి తీసుకెళ్లరాదని సూచిస్తున్నారు ఆర్టీఏ అధికారులు. గతం నుంచి అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. తాజా ప్రమాదం నేపథ్యంలో ఒక ప్రకటన జారీ చేశారు. ఆటోల్లో పరిమితికి మించి తీసుకెళ్లిన నిబంధనలో ఉల్లంఘించిన కేసులు తప్పవని హెచ్చరిస్తున్నారు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రాజారత్నం. స్కూలు కాలేజీలకు విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలు పర్మిట్లను కచ్చితంగా కలిగి ఉండాలని, ఫిట్నెస్, ఇన్సూరెన్స్తో పాటు కచ్చితంగా డ్రైవర్ కు లైసెన్స్ ఉండాలని సూచించారు. పేరెంట్స్ కూడా పిల్లలకు వాహనాల్లో పాఠశాలలకు పంపే ముందు ఆలోచించుకొని జాగ్రత్తలు తీసుకొని నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు. విద్యా సంస్థలకు విద్యార్థులను తరలించే వాహనాల వివరాలు కచ్చితంగా విద్యాసంస్థల యాజమాన్యాల దగ్గర ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

# ఎన్నికల సిబ్బంది ఎంపికపై ఈసీ దృష్టి

కడప, నవంబర్ 25, తెలంగాణలో ఎన్నికలు ముగిసిన నాలుగునెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. వాటితో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అందుకే ఏపీలోనూ ఎన్నికల సంఘం ఎన్నికల సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే ఓటర్ల జాబితా సవరణ చేస్తోంది. దీనిపై వచ్చే వివాదాల సంగతి పక్కన పెడితే ఎన్నికల సిబ్బంది ఎంపికపై ఈసీ దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఎన్నికల నిర్వహణలో పాలు పంచుకునే ఉద్యోగుల వివరాలను ఈసీ కోరింది. జిల్లాల్లోని అన్నిశాఖల వివరాలు, కేటగిరీల వారీగా పంపాలని కోరారు. అన్నిశాఖల అధికారులతోపాటు ఎన్నికల సంఘం ఆదేశాలతో విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల వివరాలు కేటగిరీలవారీగా సేకరించి పంపనున్నారు. ఏపీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ అంశంలో ఉపాధ్యాయుల్ని దూరం పెట్టాలని అనుకుంటోంది. అందు కోసం 2022 నవంబరు 29న విద్యా హక్కు చట్టంలోని నిబంధనలకు వైసీపీ ప్రభుత్వం సవరణలు చేసింది. టీచర్లకు బోధన, విద్యా సంబంధిత అంశాలు మినహా ఎలాంటి బోధనేతర పనులు అప్పగించకూడదంటూ అప్పట్లో జీవో జారీచేసింది. ఒకవేళ ఏవైనా తప్పనిసరి పరిస్థితులు ఏర్పడి అదనపు సిబ్బంది అవసరమైతే... అన్ని శాఖల ఉద్యోగులను వినియోగించిన అనంతరం అవసరమైతే మాత్రమే టీచర్ల సేవలు వాడుకోవాలని స్పష్టంచేసింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఉపాధ్యాయులే ఎక్కువగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉంటారు. అందుకే ఈసీ ప్రత్యేకంగా ఈ విషయాన్నితన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఉపాధ్యాయులను పీవోలుగా, ఏపీవోలుగా, ఇతర పోలింగ్ అధికారులుగా విధుల్లోకి తీసుకోవడంపై సంసిద్ధత జాబితాను సిద్ధం చేయాలంటూ ఎంఈవోలను కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ వివరాలు క్యాడర్‌వైజ్‌గా డిసెంబరు 25లోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపాలని జిల్లా ప్రజాపరిషత్, మున్సిపల్, మోడల్ స్కూల్, ఇతర పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు పంపారు.మరో వైపు కారణాలు ఏవైనా టీచర్లకు ఎన్నికల విధులు అప్పగించేందుకు ఏపీ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉంది. అందుకే టీచర్లకు బదులుగా సచివాలయ సిబ్బందిని ఎన్నికలకు వినియోగించుకోవాలని ఈసీకి సూచించే అవకాశం ఉంది. అయితే నిబంధనల ప్రకారం.. బోధనేతర పనులు అప్పగించకూడదని ఏపీ ప్రభుత్వం చేసిన చట్టం ఏపీకే పరిమితం. ఎన్నికల సంఘానికి వర్తించదు. ఎన్నికల విధుల నుంచి ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలంటే ఎన్నికల కమిషనే దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల నుంచి ఎంత మంది ఉద్యోగులు అందుబాటులో ఉన్నారు....ఎంతమంది ఎన్నికల విధులకు అవసరం అనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలా వద్దా అనేది ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది. అంటే ఎన్నికల విధుల్లో ఎంత మంది సిబ్బంది అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులు అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులకు ఏఏ విధులు కేటాయించాలి వంటి అంశాల్లో కేంద్ర ఎన్నికల సంఘమే తుది నిర్ణయం. అందుకే ఖచ్చితంగా ప్రభుత్వం ఎన్నికల సంఘం వద్ద అభ్యంతరం వ్యక్తం చేస్తుందని భావిస్తున్నారు. మరో వైపు ఎన్నికలను మ్యానిప్యులేట్ చేయడానికే వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకు వచ్చారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తిగా గందరగోళంగా మారడానికి వారే కారణం అంటున్నారు. సచివాలయ సిబ్బందిని బీఎల్‌వోలుగా నియమించారని .. వాలంటీర్ల సాయంతో వారు దొంగ ఓట్లు చేర్చడం... ఇతర ఓటర్లను తీసేయడం వంటివి చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. సిబ్బంది నియామకం కూడా వివాదాస్పదం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ అంశంపై సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ సంస్థ తరపున మాజీ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలు చేశారు.

# వైసీపీ నేతల్లో... కొంప ముంచేది ఎవరు...



విజయవాడ, నవంబర్ 25, అమరావతి రాజధానిని దుంప నాశనం చేశారని ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలు భగ్గుమంటున్నాయి. ప్రకాశంలో విభేదాలు.. నెల్లూరులో ఫిరాయింపులు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కరవు ఉపశమన చర్యలు తీసుకోలేదని ఉడుకుతున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ప్రభావంతో ఎన్ని సీట్లు గల్లంతు అవుతాయోనన్న ఆందోళన. విశాఖలో భూదందాలు, ఉక్కు ప్రైవేటీకరణపై ప్రజలు మండిపడుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపకుండా అధికార వైసీపీ ప్రజల మద్దతు కూడగట్టడం కష్టమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇవేమీ ఎన్నికల్లో ప్రభావం చూపకుండా జనం ఆలోచనలను కట్టడి చేయడం సాధ్యపడుతుందా అనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వైసీపీ నేతల్లో ఈ అంశాలు గుబులు రేకెత్తిస్తున్నాయి.గత ఎన్నికలకు ముందు అమరావతిని రాజధానిగా చేసేందుకు నాడు ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్జగన్అంగీకరించారు. రాజధాని ప్రాంతంలో నివాసం ఉండేందుకు సొంతిల్లు కూడా కట్టుకుంటున్నానని ప్రకటించారు. అధికారానికి వచ్చాక మూడు రాజధానుల పల్లవి ఎత్తుకున్నారు. హైకోర్టు అక్షింతలు వేసేసరికి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. రాజధాని పేరుతో ఒకేచోట లక్ష కోట్లు ఖర్చు చేయడం సాధ్యం కాదని ఇప్పుడు చెబుతున్నారు.దీంతో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ప్రజలు జగన్ సర్కారుపై భగ్గుమంటున్నారు. తాడికొండ, మంగళగిరిలాంటి నియోజకవర్గాల్లో నష్ట నివారణ కోసం పేదలకు ఇళ్లంటూ ఓ యాభై వేల కుటుంబాలను దరిచేర్చుకునేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. ఈ జిల్లాల్లో విజయం సాధించడానికి ఏం చేయాలో అర్థంగాక అధికార పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సీఎం జగన్ బంధువుల మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. ఈ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ముఖాలు మార్చి బరిలోకి దించినా గెలుస్తామనే ధీమా కనుచూపుమేర కనిపించడం లేదు. పక్కనే ఉన్న నెల్లూరు జిల్లాలో ఈపాటికే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. ఇక్కడా పరిస్థితులు ఆశాజనకంగా లేవు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కరవుతో ప్రజలు అల్లాడుతున్నారు. దీంతో ఈ జిల్లాల్లో వైసీపీ నేతలను ఓటమి భయం వెంటాడుతోంది.ఉభయ గోదావరి జిల్లాల్లోనూ పరిస్థితులు అనుకూలంగా లేవు. టీడీపీ, జనసేన పొత్తు వల్ల ఎన్ని సిట్టింగ్స్థానాలు ఎగిరిపోతాయోనన్న బెంగ పట్టుకుంది. జనసేన ప్రభావాన్ని ఎలా ఎదుర్కోవాలనే దానిపై తర్జనభర్జన పడుతున్నారు. ప్రధానంగా పోలవరం ఎఫెక్టు తప్పదని అంచనా వేస్తున్నారు.విశాఖను రాజధానిగా చేస్తామని ఎన్ని సంకేతాలిస్తున్నా ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో ఆశించిన సానుకూలత వ్యక్తం కావడం లేదు. దీనికితోడు స్టీల్ప్లాంటు అమ్మకాన్ని అడ్డుకోలేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రశాంతతకు పేరుగాంచిన విశాఖ నగరం భూదందాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని జనంలో ఆందోళన నెలకొంది. రానున్న ఎన్నికల్లో ఈ అంశాలన్నీ ప్రభావం చూపితే పరిస్థితి ఏంటని వైసీపీ నేతలు అంతర్మథనంలో కొట్టుమిట్టాడుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి జగన్ ఏం చేస్తారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

# వైసీపీ గూటికి ముద్రగడ...



కాకినాడ, నవంబర్ 25,రాజకీయనేతగా కంటే కాపు ఉద్యమనేత గానే ముద్రగడ పద్మనాభం సుపరిచితం. 1978 నుంచి 1989 వరకు నాలుగు సార్లు ప్రత్తిపాడు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండుసార్లు మంత్రిగా కూడా చేసిన అనుభవం ఉంది. 1994లో తొలిసారిగా ఆయన ఓటమి చవిచూశారు. 1999, 2004 ఎన్నికల్లో కాకినాడ నుంచి ఎంపీగా పోటీ చేయగా.. ఒకసారి గెలిచి.. మరోసారి ఓడిపోయారు. 2009లో ప్రత్తిపాడు నుంచి కాంగ్రెస్ పార్టీ ఆఫర్ ఇచ్చినా.. తాను పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ముద్రగడ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ కూడా ఓటమి ఎదురైంది. 2014 ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు పెద్దగా గుర్తించలేదు. దీంతో కాపు ఉద్యమాన్ని లేవనెత్తారు. టిడిపి ప్రభుత్వం పై గట్టిగానే పోరాటం చేశారు. ఈ క్రమంలో వైసీపీ గెలుపునకు పరోక్షంగా దోహదపడ్డారన్న టాక్ ముద్రగడపై ఉంది.2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముద్రగడ కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని ఉన్నఫలంగా నిలిపివేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ముద్రగడ వైసీపీలో చేరుతారని ఎప్పటికప్పుడు ప్రచారం జరిగింది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. ఆయన తరచూ వైసిపి నేతలు కలుస్తుంటారు. కానీ వైసీపీలో చేరిక మాత్రం ఆలస్యం అవుతోంది. అయితే జనసేన పవన్ వెంట కాపులు టర్న్ అవుతున్న నేపథ్యంలో.. ముద్రగడను పార్టీలోకి తెచ్చిఆ నష్టాన్ని అధిగమించాలని జగన్ భావిస్తున్నారు. అందుకే ముద్రగడకు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. వైసీపీలో చేరిక విషయంలో ముద్రగడ క్లారిటీ ఇవ్వనున్నారు.ఆ మధ్యన పవన్ వారాహి యాత్ర సమయంలో సవాళ్లు, ప్రతి సవాళ్లకు దిగిన సంగతి తెలిసిందే. తనపై పరోక్ష వ్యాఖ్యలు చేశారంటూ పవన్ పై ముద్రగడ ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తనపై పిఠాపురం నుంచి పోటీ చేయాలని సవాల్ చేశారు.

# ఏఏ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుస్తుందో చెప్పేసిన సీతారాం ఏచూరి

ఐదు రాష్ట్రాల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి. నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కే ఎడ్జ్ ఉందంటూ చెప్పుకొచ్చారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయమంటూ జోస్యం చెప్పారు. సీపీఎం పోటీలో లేని చోట కాంగ్రెస్‌కే తమ మద్దతు అని ఆయన ప్రకటించారు. రాజస్థాన్‌లో మాత్రం టఫ్ ఫైట్ నడుస్తోందన్నారు. బీజేపీ ఓటమే లక్ష్యంగా సీపీఎం పనిచేస్తోందని, అందుకే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నామమాత్రంగా పోటీ చేస్తున్నట్టు చెప్పారు ఏచూరి.



# కోర్టుల చుట్టూ ఏపీ రాజకీయాలు

విజయవాడ, నవంబర్ 25, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో.. ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై ఆళ్ల రామకృష్ణారెడ్డి లాంటి నేతలు న్యాయస్థానాలను ఆశ్రయించేవారు. భూ కేటాయింపులు,మంత్రివర్గ ఆమోదంలో కుండా చేసే నిర్ణయాలపై కోర్టుకు వెళ్లేవారు. ఒకరకంగా చెప్పాలంటే అప్పట్లో కేసులకు వెళ్లి అడ్డుకోవడం అరుదు.కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విధానాలపై కోర్టులను ఆశ్రయించడం పెరిగిపోయింది.ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. ఏ పాలసీని ప్రకటించినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోర్టును ఆశ్రయించడం పరిపాటిగా మారింది. వైసిపి ఎంపీ రఘురామకృష్ణంరాజు సైతం ఇష్టారాజ్యంగా కోర్టులో పిటిషన్ వేసిన సందర్భాలు కనిపిస్తున్నాయి.ఒకానొక దశలో వైసిపి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాలపై కోర్టుల ప్రభావం అధికంగా ఉండేది. చాలా పథకాల విషయంలో సైతం ప్రతికూల తీర్పులు వచ్చాయి. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అటు ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోకపోగా..ఇటు విపక్షాలు సైతం బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడంతోఏపీ విషయంలో కోర్టులో పిటిషన్లు పెరిగిపోయాయి. న్యాయస్థానాల జోక్యం అనివార్యంగా మారింది. ఈ విషయంలో ఎల్లో మీడియా వాదన కూడా వింతగా ఉండేది. చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకుంటే ఒప్పు.. జగన్ సర్కార్ తీసుకుంటే తప్పు అన్న కోణంలోఎల్లో మీడియా వ్యవహరిస్తూ వచ్చింది. ప్రజా ప్రయోజనాల పిటిషన్ల వెనుక రాజకీయం దాగి ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే కొన్ని రకాలైన ప్రభుత్వ నిర్ణయాలపై కూడా కోర్టులో కేసులు ప్రతిబంధకంగా మారాయి.చాలా సందర్భాల్లో ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఆ పరిస్థితి వచ్చిందని ఎల్లో మీడియా ప్రచారం చేసింది. అందుకు తగ్గట్టుగానే ఒక సీన్ క్రియేట్ చేయాలని చూశారు. వరుసుగా కోర్టు కేసులతో జగన్ సర్కారును ఉక్కిరిబిక్కిరి చేయడానికి ప్రయత్నించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో కోర్టులే రాజకీయ వేదికగా మారిపోయాయని చెప్పడానికి ఎటువంటి అతిశయోక్తి కాదు. చాలా రకాల నిర్ణయాలపై, ప్రభుత్వ పాలసీలపై కోర్టులను ఆశ్రయించారు. కొన్నిసార్లు అడ్డుకోగలిగారు. దానినే ప్రతిపక్షాల విజయంగా చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు అదే న్యాయస్థానాల్లో జీర్ణించుకోలేకపోతున్నారు.చట్టం, న్యాయం అందరి దృష్టిలో ఒకటేనన్న విషయాన్ని గుర్తించుకోలేకపోతున్నారు.

# వైరల్ అవుతున్న బాలసౌరి వీడియో

గుంటూరు, నవంబర్ 25, ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల దుస్థితి ఏ రేంజ్‌లో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అధ్వాన్నమైన రోడ్లతో ఏపీవాసులు నిత్యం నరకం చూస్తున్నారు. ఇక వర్షం పడిందంటే చాలు రోడ్ల సంగతి వర్ణనాతీతంగా మారిపోతోంది. రోడ్లు బాగుచేయాలని టీడీపీ, జనసేన ఎన్నో నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. అయితే, ఇప్పటికి ఏపీలో పలుచోట్ల రోడ్లు భయంకరంగానే ఉన్నాయి. ఏపీలోని రహదారులు అధ్వానంగా మారడంపై “గుడ్ మార్నింగ్ సీఎం సార్” పేరుతో జనసేన డిజిటల్ క్యాంపెన్ నిర్వహించింది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. రాష్ట్రంలో చేతగాని పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారుతుందని విమర్శలు గుప్పించారు. గుడ్ మార్నింగ్ సీఎం సార్ అంటూ ఫ్లకార్డులు పట్టుకుని హల్ చల్ చేశారు. టీడీపీ కూడా గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది అనే నిరసన కార్యక్రమం నిర్వహిస్తోంది.రిసెంట్ గా సీఎం కేసీఆర్ సైతం ఏపీ రోడ్లపై విమర్శలు గుప్పించారు. ఏపీ, తెలంగాణలో జరిగిన అభివృద్ధిని పోలుస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి? డబుల్ రోడ్ వస్తే తెలంగాణ.. సింగిల్ రోడ్ వస్తే ఏపీ” అని చేసిన కామెంట్స్ తెగ వైరల్ అయ్యాయి.తాజాగా, ఏపీలోని రోడ్ల దుస్థితిపై అధికార పార్టీ, వైసీపీ ఎంపీ బాలసౌరి స్వయంగా వీడియో తీశారు. అంతేకాదు ఆ వీడియోను జగన్ కు పంపించి రోడ్డు వేయించాలని కోరారు. అయితే, కృష్ణా జిల్లా కోడూరు అవనిగడ్డ ఊరులో గత ఏడాది పర్యటించినప్పుడు స్వయంగా రూ.35 కోట్లు ప్రకటించారు సీఎం జగన్. అయినా, ఇప్పటికి ఆ రోడ్ల పరిస్థితి మాత్రం అలానే కనిపిస్తోంది.

# కులగణన వాయిదా

నెల్లూరు, నవంబర్ 25,ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కుల గణన ప్రక్రియను తాత్కలికంగా వాయిదా వేశారు. ఈ విషయాన్ని ?మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 27వ తేదీ నుండి కుల గణన ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించింది. ఇందు కోసం సన్నాహక శిబిరాలను కూడా పూర్తి చేశారు. పూర్తి స్థాయి కులగణనకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 27 నుంచి వారం రోజుల్లో కులగణన చేయాలనుకున్నారు. కనీ ఇప్పుడు డిసెంబర్ 10వ తేదీ నుండి చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం కొనసాగుతోంది. దీంతో పాటుగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో, కులగణన కార్యక్రమాన్ని డిసెంబర్ 10వ తేదీ వరకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కులగణన సర్వేను వారం రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నిర్ణయాల్లో సవరణ చేసింది. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద వేర్వేరు చోట్ల మూడు గ్రామ సచివాలయాలు, రెండు వార్డు సచివాలయాల పరిధిలో సర్వే నిర్వహించారు. ఈ నెల 27 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కసరత్తు పూర్తి చేసింది. డిసెంబర్ 3 నాటికి సర్వే పూర్తి చేయాలని భావించింది. కానీ, ఇప్పటికే ప్రారంభమైన కార్యక్రమాల్లో అవాంతరాలు రాకుండా తాజా నిర్ణయం తీసుకుంది.కులగణన వాలంటీర్లతో నిర్వహింప చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక యాప్ సిద్ధం చేశారు. కుల గణన సర్వే వివరాల నమోదుకు వాలంటీర్ల సెల్ ఫోన్ లో ప్రత్యేక యాప్ పొందుపరిచారు. సర్వే ప్రారంభం నుంచి ముగింపు వరకు వాలంటీరు ఒకే సెల్ ఫోన్ ను వినియోగించాలి. వివరాలు సేకరించేటప్పుడు గానీ, పూర్తి అయిన తరువాత గానీ, స్క్రీన్ షాట్ లేదా వీడియో రికార్డింగ్ చేసేందుకు వీలు లేకుండా యాప్ ను డిజైన్ చేసారు. సర్వేలో భాగంగా చిరునామా, కుటుంబ సభ్యుల సంఖ్య, వివాహ వివరాలు, కులం, ఉపకులం, మతం, రేషన్ కార్డు నంబర్, విద్యార్హత, ఇంటి వివరాలు, వంట గ్యాస్ తో పాటుగా ఉపాధికి సంబంధించిన వివరాలు సేకరించనున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు డిసెంబర్ 10వ తేదీ నుంచ కులగణన ప్రారంభం అవుతుంది. కులగణన ద్వారా బీసీ కులాలకు సంబంధించి ఒక స్పష్టత వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. వృత్తులవారీగా సమగ్ర అధ్యయనం చేపట్టనుంది ఏపీ ప్రభుత్వం. దీంతో బీసీ సామాజిక వర్గాల వారీగా ఉన్న జనాభాపై స్పష్టత రానుంది. ఇలా వివరాలు తెలిస్తే.. పథకాలు సక్రమంగా అమలు చేయవచ్చని అంచనా వేస్తోంది.

## పౌర్ణమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో రాజ శ్యామల హోమం.

విభారె న్యూస్ నవంబర్ 25 కర్నూలు జిల్లా ప్రతినిధి. 27-11-2023 రెండవ సోమవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 10:30 గం లకు నవగ్రహ, గణపతి, రుద్ర హోమ సహిత శ్రీ రాజశ్యామల హోమం జరుపబడును, కార్తీక మాసం లో చేసుకొనే ఈశ్వరారాధన సమస్త గ్రహ దోషాలు మృత్యు దోషాలు తొలిగి ఆయురారోగ్యాలు ఐశ్వర్య సిద్ధి కలుగును మరియు శ్రీరాజ శ్యామల హోమం చేసుకొనుట ద్వారా సకల విద్యా, ఉద్యోగ, వ్యాపార, అధికార ప్రాప్తి కలుగును. హోమం ప్రధానంగా 4000/-సంకల్పం 116/-వివరములకు డి. లక్ష్మినరసింహ శర్మదేవాలయంఫోన్‌పేగూగుల్‌పేనెంబరు: 8896123777.

## పౌర్ణమి సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో జ్వాలాతోరణం..

విభారె న్యూస్ నవంబర్ 25 కర్నూలు (జిల్లా ప్రతినిధి). 26.11.2023 ఆదివారం శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో కార్తీకమాసము పూర్ణిమ (రాత్రి పూర్ణిమ) గల సందర్భంగా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం రాత్రి 7 గంలకు దేవాలయప్రాంగణములోజ్వాలాతోరణంఏర్పాటు చేయబడినది. కార్తీక మాసంలో పౌర్ణమి నాడు జ్వాలాతో రణ దర్శనం,ప్రదిక్షణంద్వారాసమస్తపాపాలు తొలగి ఆయురారోగ్య ఐశ్వర్యములు కలిగి, పరమేశ్వర అనుగ్రహం సిద్ధిస్తుంది.

## శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం..



విభారె న్యూస్ నవంబర్ 25 ఎమ్మిగనూరు. 1వ. వార్డు తేరుబజారు లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సం"మాదిరిగా కార్తీక పౌర్ణమి రోజున స్వామి వారికి ఉదయం అభిషేకం,ఆకు పూజ,సాయంత్రం 6గం:లకు కార్తీక దీ పో త్సవం ను వార్డు కౌన్సిలర్ కామార్తి నాగేశప్ప ,వార్డు సభ్యుల అధ్వర్యంలో ఈ.కార్యక్రమములు జరుగును కావున భక్తా దులు అందరూ పాల్గొని మీ జీవితాలలో వెలుగులు నింపాలని ఆ బస వేశ్వరుని కరుణ,కటాక్షము ఎల్లపుడూ మీకు ప్రసాదించాలని కోరుతూ,కార్తీక పౌర్ణమి శుభకాంక్షలు.

## సోమవారము డయల్ యువర్ డి.పి.టి. ఓ..

విభారె న్యూస్ నవంబర్ 25 కర్నూలు (జిల్లా ప్రతినిధి). జిల్లా ప్రజలకు సంబంధించిన బస్సు రవాణా సమస్యల పరిష్కారం కొరకు, సలహాలు స్వీకరించుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగం, కర్నూల్ జిల్లా ప్రాంతీయ అధికారి,తేది: 27.11.2023న"డయల్‌యువర్ డి.పి.టి.ఓ." కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సాయంత్రం 04.30 గంటల నుండి 05.30 గంటల మధ్య నిర్వహిస్తారు. కావున, ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని,ఏవైనా సమస్యలు/సూచనలు ఉన్న యెడల " డయల్ యువర్ డి.పి.టి.ఓ." ప్రోగ్రాం లో తెలియజేయవలసిందిగా కోరడమైనది. డయల్ చేయవలసిన ఫోన్ నెంబరు : 08518-296677తేది : 27.11.2023సమయం : సాయంత్రం 04.30 నుండి 05.30 గంటల వరకు....

## దేశవ్యాప్త ధర్నాలకు పిలుపు

**విజయవాడ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ**

విశాఖపట్టణం,నవంబర్25 : దేశ వ్యాప్త కార్మిక, రైతు సంఘాల పిలుపుమేరకు ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాకు వందలాదిగా కదిలి రావాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం గోడ పోస్టర్ లంకెలపాలెం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ధరలు నియంత్రించాలని ఆహారం, మందులు, వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి రద్దు చేయాలన్నారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పై ఎక్సైజ్ పనులు గణనీయంగా తగ్గించాలన్నారు

# శిరీష బర్రెలక్క గెలవాలి...



విభారె న్యూస్ నవంబర్ 25 కర్నూలు...అవును శిరీష గెలవాలి ఎందుకంటే ఆమె నిరుద్యోగ యువతకి ఓ ప్రతీక. అవును శిరీష గెలవాలి ఎందుకంటే అతి కష్టం మీద చదువుకొని ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసుకుంది .అందరిలాగే తనకు మంచి ఉద్యోగం వస్తుంది బాగా సెటిల్ అవ్వచ్చని కలలు కంది. కాని అందరి నిరుద్యోగుల మాదిరే చాలామంది యువత లాగా ఉద్యోగాలు రాక నిరాశ పడింది. నిరాశ నిస్పృహలతో ఉండిపోకుండా తన సొంత కాళ్ళ మీద తను నిలబడింది. బర్రెలను కాచుకోవడం తప్పేమీ కాదు.. ఇందులో చిన్నతనం ఏమీ లేదు.. కానీ ఆమె సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ పొందింది.. ఎందుకంటే ఆమె నిరుద్యోగాన్ని ఒక సెటైర్ గా మార్చింది.. ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండ కట్టింది..మనందరికీ తెలిసినా తెలియనట్లు ఉండే విషయమేమంటే చదువుకున్న అందరికీ ఉద్యోగాలు రావు.. చదువుకున్న అందరికీ ఉద్యోగాలు రావడం ఏ దేశంలో కూడా సాధ్యం కాదు.. ఈ సమస్య అనేది అన్ని దేశాలలో ఉంది.. ఇకపై ఉంది.. రేపు కూడా ఉంటుంది.. ఎల్లప్పుడూ ఉంటుంది.. మెకాలే ప్రవేశపెట్టిన విద్యా విధానంలో మన చదువులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకు గుమాస్తా పనులు చేసేందుకు అనే మైండ్ సెట్ నుంచి మనం బయటపడలేకు న్నాం.. చదువు విజ్ఞానం కోసం ఆ విజ్ఞానం మనం ధనం సంపాదించుకోవడానికి ఉపయోగించుకోవాలి అనే మన భారతీయ విద్యా విధానం నుంచి మనం చాలా దూరం జరిగిపోయాం..అయితే శిరీష ఒక నిరుద్యోగ యువతకి ప్రతీక.. ఎందరో నిరుద్యోగ యువతలను ప్రభావితం చేస్తుంది.. నిజంగానే ఆమె ఎందరో నిరుద్యోగుల గొంతుకైంది.. ఆమె గెలవాలి అని అందరూ కోరుకుంటారు.. కానీ ఎలా గెలుస్తుంది?? మన దేశంలో ఓటు వేసే వారిలో చాలామంది విద్యాధికులు కారు.. చాలామంది సోషల్ మీడియా చూడరు.. ఎలా ఉంటుంది అంటే ఎన్నికల గుర్తు మారితేనే ఓట్లు తారుమారయి గెలుపోటములు మారుతా యేమో అనేంత నిరక్షరాస్యత ఉంది.. అంతేకాకుండా ఎన్నికల లో మద్యం ఏరులై ప్రవహిస్తుంది.. నోట్లు గాలికి విసిరేయ పడతాయి.. అసలు మాకు ఎందుకు డబ్బులు ఇవ్వలేదు మేమెందుకు ఓటెయ్యాలి అని అడిగే జనాలు ఉన్నారు.. కులం మతం ప్రాంతం లాంటివన్నీ ఎన్నికలలో తమ ప్రభా వాన్ని చూపుతాయి... కేవలం సోషల్ మీడియా ప్రచారంతోనే శిరీష గెలవలేదు.. ఆమె గెలవాలి అంటే ఆమెకు నిరుద్యోగ యువతనే కాకుండా సమాజమంతా ఆమె వెనక నిలబడాలి.. ఆమె గెలవాలి అనేది ఒక ఎమోషన్.. కానీ దానిని అంచనా వేయలేం... చాలామందికి ఆమె మెచ్యూరిటీ స్థాయి, ఎమోషనల్ కోటెంట్, సామాజిక ఆర్థిక పరిస్థితులు కూడా పరిగణలోకి వస్తాయి..కావున ఆమె వీటినన్నిటిని అధిగమించి ఎన్నికల బరిలో హేమా హేమిలతో తలబడి గెలుపొందాలని, అలా గెలిచి యువతకు ఒక స్ఫూర్తి కావాలని మనం ఆశిద్దాం

## రావూస్ కళాశాలలో ఘనంగా ముందస్తు రాజ్యాంగ, జాతీయ వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం...

విభారె న్యూస్ నవంబర్ 25 ఎమ్మిగనూరు. పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో ముందస్తు రాజ్యాంగ దినోత్సవము, జాతీయ వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవాని కళాశాల సీఈవో తిరుమలరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. శనివారం కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ వ్యాయామ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ కె.గోరంట్ల మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలన్నిటిలోకంటే అతి పెద్దది, రాజ్యాంగ పరిషత్తు ముసాయిధ కమిటీద్వారా ప్రపంచంలోని సుమారు 150 రాజ్యాంగాలను పరిశీలించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల11 నెలల 18 రోజులు రాజ్యాంగాన్ని వ్రాసి రాజ్యాంగ పరిషత్ కు 1949 నవంబర్ 26వ తేదీన సమర్పించాడని దీనినే రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలియజేశారు. భారత రాజ్యాంగం భిన్నత్వంలో ఏకత్వంతో కూడుకొని దేశపరిపాలనకు, ప్రజలకు దిశానిర్దేశం చేస్తుందని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధులను కూడా సక్రమంగా నిర్వర్తించినప్పుడే రాజ్యాంగం కాపాడబడుతుందని విద్యార్థులకు సూచించారు. వ్యాయామ అధ్యాపకులు గోవింద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం...


క్రీడల్లో కూడా ఆసక్తిని కనపరచాలి,క్రీడలు ఆడటం వల్ల మానసిక ఒత్తిడితగ్గి,శారీరక ఆరోగ్యం మరియు ఆహ్లాదాన్ని కలిగిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్,వైస్ ప్రిన్సిపల్ ఇర్ఫాన్, కళాశాల బి.ఎ విభాగాదిపతి నరసింహులు, కళాశాల వ్యాయామ అధ్యాపకులు ధనుంజయ తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కర్నూలు తాలూకా పోలీసులకు అభినందనలు..

**- పేరుకుపోయిన కేసుల చేధనలో నిమగ్నం**

**- సిఐ శ్రీరాం,ఎస్ఐ రామయ్యఆధ్వర్యంలో ఎట్టకేలకు కొలిక్కి వస్తున్న పాతకేసులు...**

విభారె న్యూస్ నవంబర్ 25 కర్నూలు..కర్నూలు తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని గార్గేయపురం గ్రామంలో 10 సెప్టెంబర్ 2020 న ఈ గ్రామానికి చెందిన మంగలి శశి కుమార్, ఇతని తండ్రి మంగలి నాగరాజు పై,పసుపల గ్రామానికి చెందిన మంగలి వీరాపురం పుల్లయ్య భార్య శివమ్మ,వీరి కుమారులు పెద్ద పులేంద్ర, చిన్న పులేంద్ర, గార్గేయపురం గ్రామానికి చెందిన మంగలి రామ్మోహన్, ఇతని భార్య పుష్పలత, బెంగళూరు నగరానికి చెందిన మంగలి సుజాతలు, పై ఇద్దరిపైహత్యాయత్నం చేయగా, 13(అర్ధరాత్రి దాటిన తర్వాత బాధితులు కూడా అక్కడే ఉన్నారు)సెప్టెంబర్ 2020 న అప్పటి సిఐ ఓబులేసు సమక్షంలో క్రైమ్ నెంబర్




934/2020 ఐపిసి 324 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.కాగా ఈ కేసు ఇప్పటివరకూ కోర్టుకు రాలేదు, కేసు రాజీ అవుతారా అనే కోణంలో భాగంగా 25.11.2023 రోజున ఎస్ఐ రామయ్య, రక్షకభటుడు మాధవ్ కృష్ణలు రెండు పార్టీలను స్టేషన్ కు పిలవగా,బాధితులు పోలీసులకు చట్టానికి గౌరవం ఇచ్చి హాజరు కాగా,నిందితులు మాత్రం ఆరు మంది ఉండగా ఒక్కరే హాజరు కావడం పోలీసులపై ఉన్న నమ్మకం పోవడమే అవుతుందన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రవేటు స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలి

**ఏఐఎస్ఎ, ఎన్ఎస్ యు ఏకదిరి**

నవంబర్ 25 నిబంధనలకు విరుద్ధంగా ప్రవేటు స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలనీ వినతి పత్రం ఇస్తున్న ఏఐఎస్ఎ, ఎన్ఎస్ యు నాయకులు సాదన స్కూల్ బస్సు లో 41 మంది పర్మిషన్ అయితే దాదాపుగా 60 మందిని ఎందుకు ఎక్కించి పిల్లల జీవితలతో చెలగాటం ఆడుతున్నారు అడిగిన విద్యార్థి నాయకులకు మాకు ఇష్టం వచ్చిన అంతమందిని ఏక్కిస్తం అంటున్న యాజమాన్యం. స్కూల్ బస్సుకి 41 మంది పరిమిషన్ ఇస్తే 70 మంది ఎక్కించి పిల్లల జీవితాలతో ఆడుకుంటున్న విద్య సంస్థలు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గాలివీడు ఉపేంద్ర కదిరి పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు ఢ కళాశాలలు బస్సులు నిబంధనలకు విరుద్ధంగా సీటు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి వారి జీవితాలతో ప్రవేటు విద్యా సంస్థలు చెలగటమడుతున్నాయి. అదేవిధంగా కొన్ని పాఠశాలలైతే ఇటువంటి పర్మిషన్ లేకుండా ఫిట్నెస్ లేని చిన్న చిన్న వాహనంలో పిల్లలను తీసుకుపోవడం జరుగుతున్నది. స్కూల్ బస్సు నడిపే కొంతమంది డ్రైవర్లకు లైసెన్స్ లేకున్నా బస్సులు నడుపుతున్నారు.



డ్రైవర్లు వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడుతూ ఉన్నారు. కావున ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రైవేటు విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు లైసెన్సు చెక్ చేయాలి. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం బస్సు నడిపే డ్రైవర్లకు విద్యాసంస్థల వారు డ్రగ్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి తర్వాతే బస్సు ఎక్కే విధంగా చర్యలు తీసుకోవాలి. ఫోను మాట్లాడుతూ వాహనం నడిపే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎ, ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ నియోజకవర్గ కార్యదర్శి కిరణ్ దేవ్,సాయి కుమార్, రాకేష్, బాలాజి,అంజినేయులు తదితర నాయకులు పాల్గొన్నారు

## మంచి జరగాలంటే మళ్లీ ఆంధ్రకి జగనే రావాలి...

**మంత్రాలయము.కి మంచి జరగాలంటే మళ్లీ బాలనాగిరెడ్డి.. నాలుగో సారి ఎమ్మెల్యే కావాలి. వైఎస్ఆర్సిపి నాయకులు బోయ అల్లయ్య**



పెద్దకడబూరు నవంబర్ 25 ( విభారె న్యూస్) పెద్దకడబూ రు.మండల పరిధిలో కంబాలదిన్నె గ్రామంలో.. శనివారం. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆల్లయ్య మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ మంచి జరగాలంటే. సంక్షేమ సారథిముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలి. మంత్రాలయం నియోజవర్గానికి. మంచి జరగాలంటే. నాలుగోసారి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలవాలి. అల్లయ్య అన్నారు ఎంతమంది కలిసి వచ్చిన. ఆంధ్రలోజగన్‌ని. మామంత్రాలయంలో. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి. గెలుపును ఎవరు ఆపలేరు.. ప్రతిపక్ష పార్టీ నాయకులు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు నమ్మరు. వచ్చే ఎన్నికల్లో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని.. మంత్రాలయం నియోజవర్గంలో. 50,000 మెజార్టీతో మా ఎమ్మెల్యే విజయం సాధిస్తాడు కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ గడ్డ. జగనన్న అడ్డా. మంత్రాలయం గడ్డ. రాంపురం రెడ్డి. సోదరుల అడ్డా..

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పథకాలు మేము కూడా అమలు చేస్తామంటున్న టిడిపి



గోనెగండ్ల నవంబర్ 25 విభారె న్యూస్ ప్రతినిధి :- ఈరోజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు నాలుగవ వార్డు బూత్ నంబర్ 235లో శివాలయం వీధిలో ప్రజలతో పథకాలు వివరిస్తూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ మహాశక్తి తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్న వారందరికీ 15 వేల రూపాయలు ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి రైతుకు ఏట 20,000 రూపాయలు ఆర్థిక సాయం 20 లక్షల మంది యువత ఉపాధి నిరుద్యోగులకు ఇవ్వగలం నిధి నుంచి నెలకు 3000 నిరుద్యోగ భృతి ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ టీ రమేష్ నాయుడు బూత్ కన్వీనర్ మైనార్టీ యువ నాయకుడు కొండల షఫీ భాస్కర్ యాదవ్ చేనేత మహేశు బద్రి రంగన్న జయమ్మ శ్రీనివాసులు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190